



# కన్నీటి దృశ్యాలు

పంజాల జగన్నాథం

**జ్వా**లలు... కేకలు... అరుపులు... మంటల్లో స్త్రీ ఆకారం. ఇంట్లో ఏడ్పులు, పెడబొబ్బలు. జనం గుమికూడారు. కొందరు మంటలార్పడానికి ప్రయత్నిస్తున్నారు. ఎవరో ఆకారంపై బకెట్లతో నీళ్ళు చల్లుతున్నారు. వీధంతా కోలాహలంగా ఉంది. ఉవ్వెత్తున లేసిన మంటలు చల్లారాయి. ఆకారం కుప్పకూలింది. శరీరం కాల్చిన రబ్బర్‌లా అయింది. దృశ్యం భయానకంగా ఉంది. ఎవరో ఆటో తెచ్చారు. కొందరు ఆకారాన్ని దుప్పటిలో మోసుకెళ్ళి ఆటోలో వేశారు. హాస్పిటల్ వైపు దూసుకెళ్ళింది ఆటో.

జీవితం ఎప్పుడు ఎలాంటి మలుపు తిరుగుతుందో ఎవరికీ తెలియదు. అన్నీ అనుకున్నట్లు జరుగుతూ ఆనంద డోలికల్లో తేలియాడుతున్న సమయంలో పిడుగులాంటి సంఘటన. భర్త అకాల మరణం. దాన్నుంచి తేరుకోకముందే ఊహించని రీతిలో ఎదిగిన కూతురు నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకోవడం జానకి జీవితంలో అశనిపాతమైంది.

సాయంకాలం ఏడవుతోంది. విద్యుత్ దీపాల కాంతి చిక్కని చీకటిని చీల్చివేస్తోంది. ఆటో హాస్పిటల్ ముందు ఆగింది. పేషెంట్‌తో వచ్చిన పెద్దమనిషి కాంపౌండర్ని పిలిచి "బర్నింగ్ కేసయ్యా! పేషెంట్ కండిషన్ సీరియస్‌గా ఉంది! త్వరగా ట్రీట్‌మెంట్ మొదలెట్టాలి!" అంటూ తొందర చేస్తున్నాడు.

"డాక్టర్ లేడు. బయటకు వెళ్ళాడు" కాంపౌండర్ సమాధానం. పేషెంట్ తాలూకు వాళ్ళలో ఆత్రుత.

"ఇన్‌చార్జి ఎవరయ్యా?" పెద్దమనిషి కంఠంలో కోపం ధ్వనించింది. కాంపౌండర్ ఏదో నసిగాడు. "గవర్నమెంటు హాస్పిటల్స్ అన్నీ ఇలాగే అఘోరించాయి". పేషెంటు బంధువులు తలో మాట అంటూ కాంపౌండర్‌పై విరుచుకుపడ్డారు.

కాంపౌండర్ అటెండర్ని పిలిచి 'సీరియస్ పేషెంట్ వచ్చిందని' చెవిలో ఏదో చెప్పి డాక్టర్ కొరకు పంపించాడు. కాంపౌండర్ ఇతర సిబ్బంది సహాయంతో పేషెంట్‌ని డ్రెస్సింగ్ రూంలోకి తీసుకెళ్ళాడు. పేషెంటు సంబంధితుడొకాయన డాక్టర్‌మీదికి గయ్యిన లేచాడు.

'నా బిడ్డను కాపాడండి' అంటూ చేతులు జోడించి దీనంగా అర్థిస్తోంది పేషెంటు తల్లి. డాక్టరు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా నేరుగా థియేటర్‌లోకి వెళ్ళాడు. కాంపౌండర్ సహాయంతో ఆకారంపై గుడ్డల్ని తొలగించాడు. కాలిన శరీర భాగాల్ని ఆంటిసెప్టిక్ లోషన్‌తో శుభ్రం చేసి ఆయింట్‌మెంట్ పూశాడు. ఐ.వి. ఫ్లూయిడ్స్ అరేంజ్ చేశాడు. పేషెంట్ కళ్ళూ, నాలిక కాలి ఉన్నాయి. ముఖం బొగ్గుగా మారింది. కాలిన చేతులతో పేషెంటు బంధువులకు దండం పెడుతుంటే అందరి కళ్ళలో నీళ్ళు కమ్ముకున్నాయి.

పేషెంట్‌ను స్ట్రెచర్‌పై బర్నింగ్ వార్డుకు షిఫ్టు చేశారు. బంధువుల్లో భయాందోళనలు. థియేటర్ నుండి డాక్టర్ బయటకు వచ్చి 'పేషెంటు సంబంధితులెవరు' అని అడిగాడు. ఒకాయన డాక్టరు వద్దకు వెళ్ళి 'నేను పేషెంట్ తాతని' అని చెప్పాడు.

## తేడా

చదువు పూర్తికాగానే
చైనాలో
ఏడాది జైలుశిక్ష తప్పనిసరి
క్రమశిక్షణ కొరకు
కొరియాలో
రెండేళ్ళు మిలిటరీ
దేశ రక్షణకు
మనకేమో...
ప్రజల మీదకు వదిలేస్తారు
ఉద్యోగాల పేరుతో!

**- ఈతకోట సుబ్బారావు**

"చూడండీ! పేషెంటు యాభై శాతానికి పైగా కాలింది. కండిషన్ సీరియస్‌గా ఉంది!" పరిస్థితిని వివరించాడు డాక్టర్.

"సార్! హైదరాబాదు తీసుకెళ్తే బతుకుతుందా?" పేషెంటు తాత ఆశతో అడిగాడు డాక్టర్ని.

"ఎక్కడికి తీసుకెళ్ళినా ట్రీట్‌మెంటు ఇదే! మీరంతా మెంటల్‌గా ప్రిపేర్ కావాలి" పేషెంటు బతకడం కష్టమనే విషయాన్ని పరోక్షంగా సూచించాడు డాక్టర్. విషయం గ్రహించిన ముసలాయన వెన్నెముకలో చలికెరటం పాకింది. ఆయన గుండె బరువుగా మూలిగింది! అతనిలో ఓ గాఢమైన నిట్టూర్పు! కళ్ళల్లో పేరుకున్న కన్నీటి పొరల్ని చేతి రుమాలుతో నెమ్మదిగా అద్దుకున్నాడు.

"పట్నం తీసుకెళ్దాం" బతుకుతుందనే ఆశతో విషయం తెలియని పేషెంటు తల్లి ఆరాటపడుతోంది.

"కాలిన కేసులకు ట్రీట్‌మెంట్ ఎక్కడయినా ఒక్కటేనంటున్నారమ్మా! ఈ స్థితిలో పేషెంటుని కదిలించడం అంత మంచిది కాదంటున్నారు డాక్టరుగారు. గుండె దిటవు చేసుకోవాలమ్మా!" ముసలాయన ధైర్యవచనాలు చెబుతున్నాడు తన బిడ్డకి.

చికిత్స కొనసాగుతోంది. పేషెంటు సరిగ్గా ఇరవై నాలుగు గంటలు మృత్యువుతో హోరాహోరీగా పోరాడి అంతిమశ్వాస వదిలింది. పేషెంట్ నాలుక, కాలడం వల్ల మరణ వాంగ్మూలం తీసుకోలేకపోయారు. కాలిన మనిషి పెళ్ళికాని యువతి. పలు అనుమానాలు. ఇంటరాగేషన్. ప్రాణాలు పోయి తల్లీ, బంధువులు కన్నీరు మున్నీరుగా ఏడుస్తోంటే, మరోవైపు యక్ష ప్రశ్నలతో పోలీసుల వేదన.

జానకి, ఆమె భర్త ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు. ఆర్థికంగా అభివృద్ధి చెందారు. జీవన ప్రమాణాలు పెరిగాయి. ఫలితంగా వాళ్ళ ఆలోచనా విధానంలో మార్పు రాసాగింది. తన కూతురు రేష్మా జీవితాన్ని అందలం ఎక్కించాలనీ, బాగా డబ్బున్న వాళ్ళతో వియ్యం అందాలనీ ఏవేవో కలలు కన్నది జానకి. కానీ, జానకి తన జీవితంలో ఎంతో కోల్పోయింది. జానకికి తన మనస్సు పొరల్లో నిక్షిప్తమైన గతం తాలూకు జ్ఞాపకాలు కళ్ళముందు తారట్లాడ సాగాయి.

✳ ✳ ✳

"అమ్మా!" రేష్మా పిలుపు.

"ఏంటమ్మా?" ప్రశ్నార్థకంగా చూసింది జానకి తన కూతురివైపు.

"ఆఁ ఏం లేదమ్మా! మరీ ... మరీ...."

"ఏంటే? ఆ నసుగుడూ .... సరిగా చెప్పు!"


"అత్తయ్యావాళ్ళు వస్తున్నారట!..."

"ఎందుకట?" మొహం చిట్లిస్తూ అడిగింది జానకి.

"ఎందుకేంటమ్మా? బావకి నన్నడగటానికి!"

"బావా, బావా! నీకెప్పుడూ అదే గొడవ. చదువు సంధ్యలు పెద్దగా లేవు. ఉద్యోగం లేదు. నిన్నెట్లా ఇచ్చేదే? చూసిచూసి నీ గొంతు కోయలేను. చూడు రేష్మా! నీ బాగోగులు మాకు తెలుసు. బావను మరిచిపో!" తీవ్రంగానే చెప్పింది జానకి.

"బావ బిజినెస్ చేస్తున్నాడు కదమ్మా!"



"రేష్మా! బిజినెస్ సంగతేమిటో నాకు బాగా తెలుసు. అయినా భద్రతలేని నడమంత్రపు బిజినెస్ ప్రయోజనం లేనిదమ్మా! ఏ క్షణాన ఏం జరుగుతుందో చెప్పలేం. గవర్నమెంటు ఉద్యోగం సంబంధం చూద్దాం. ఇహ ఆ ఊసెత్తకు నా దగ్గర" కటువుగా చెప్పింది జానకి. రేష్మ కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి. దిగాలుగా వెళ్ళిపోయింది అక్కడి నుండి రేష్మ.

* * *

"ఏమ్మా రేష్మా! నాన్న లేరా?" అంటూ ఇంట్లోకి అడుగు పెట్టింది వరలక్ష్మి. వీర్రాఘవయ్య భార్య వరలక్ష్మిని అనుసరించాడు. అత్తయ్య పిలుపు వినగానే తుళ్ళిపడింది రేష్మ. సిగ్గుతో తలూపుతూ గుమ్మంలోంచి తప్పుకుంది. వరలక్ష్మి, వీర్రాఘవయ్యలు లోనికి వెళ్ళారు. వెనగ్గా వస్తోన్న బావ వినోద్‌ను చూడగానే రేష్మ ముఖం వికసించింది. వినోద్‌కు రేష్మను చూడగానే బాల్యస్మృతులు జ్ఞాపకం రాసాగాయి. తనూ, రేష్మా కలిసి తొక్కుడుబిళ్ళ, చెమ్మచెక్క, కోతికొమ్మచ్చి, దాగుడుమూతలు ఎన్నో ఆటలు ఆడుకున్నారు. గతం వారిద్దరినీ కొద్దిసేపు ఈ లోకాన్నే మరిపించింది.

"రేష్మా! బావున్నావా?" ప్రేమగా పలకరించాడు వినోద్. బావ పలకరింపుతో పులకించిపోయింది రేష్మ. ఆమెలో చెలరేగుతోన్న ప్రేమ ఊహలకి రెక్కలొచ్చాయి. అవి ఊరు, ఏరు దాటి, పచ్చని పొలాలు దాటి ఆకాశవీధుల్లో స్వేచ్ఛగా, యధేచ్ఛగా విహరిస్తున్నాయి. రేష్మ సిగ్గుతో తలొంచుకుని అర్ధనిమీలిత నేత్రాలతో 'ఔనన్నట్లు' తలూపింది రేష్మ. గొంతులో తీగ తెగిన వీణానాదం. తపస్వినిలా కళ్ళు పైకెత్తి చూసింది. ఆ చూపులో ఎన్నో భావతంత్రులు. మరోవైపు ఆమె ముఖంలో ఏదో తెలియని అశాంతి, నిరాశ.

"బావా మన పెళ్ళికి అమ్మా, నాన్నా ఒప్పుకునేట్టు లేరు".

"ఏం ఎందుకనీ! నాకు పెద్దగా చదువులేదనీ, ప్రభుత్వ ఉద్యోగినీ కాదనేగా!!"

ఔనన్నట్లు తలూపింది రేష్మ అమాయకంగా.

"కానీ, రేష్మా! నేను బిజినెస్ చేస్తున్నాను. బాగానే సంపాదిస్తున్నానుగా!"

"బావా బిజినెస్‌మీద మా వాళ్ళకు నమ్మకం లేదు. వ్యాపారం భద్రత లేనిదంటున్నారు".

"మరి నన్నేం చేయమంటావ్ రేష్మా? ఇప్పటి పరిస్థితుల్లో పెద్దపెద్ద చదువులున్న ఎంతో మంది నిరుద్యోగులుగా ఉన్నారు. నేను చేస్తున్న వ్యాపారంతో కట్టుకున్నవాళ్ళను పోషించుకో గలను".

"బావా! నీవు లేకుండా నేను జీవించలేను. నా పెళ్ళి ఇతరులతో కలలో కూడా ఊహించుకోలేక పోతున్నాను. బావా మన చిన్ననాటి ఊసులన్నీ ఊహలుగా మిగిలి పోవలసిందేనా?" కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరుగుతుండగా గద్గద స్వరంతో అంది రేష్మ.

"వినోద్!" లోపలి నుండి వీర్రాఘవయ్య పిలుపు. వినోద్, రేష్మ ఇద్దరూ హాల్లోకి వచ్చారు. హాల్ వాతావరణం అంతా గంభీరంగా ఉంది. టీ.వి.లో ఏదో సీరియల్, భారమైన మ్యూజిక్. లోపలి నుండి రేష్మ నాన్న శ్రీధర్ బయటకు వస్తూ చెల్లెలిని, బావనూ చిరునవ్వుతో పలకరించాడు. అందరూ హాల్లో ఆసీనులయ్యారు. శ్రీధర్, వీర్రాఘవయ్యలు పరస్పర యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఇంతలోకి వంటింట్లోంచి శ్రీధర్ భార్య జానకి వచ్చింది. జానకి, వరలక్ష్మిలు ఒకరినొకరు పలకరించుకున్నారు.

"రండి వదినా భోజనాలకు!" అంటూ డైనింగ్ హాల్లోకి దారితీసింది జానకి. అంతా భోజనాలు ముగించారు. వక్కలు వేసుకుని హాల్లో కూర్చున్నారు. అంతా నిశ్శబ్దం. విషయం ఎలా కదపాలో వరలక్ష్మికి తోచడంలేదు. ఎలాగో తెములుకుని "చూడన్నయ్యా! మంచి రోజులు రాబోతున్నాయి. వినోద్‌కు పెళ్ళి చేయాలను కుంటున్నాం" అంటూ అన్నయ్య, వదిన మొహాల్లోకి మార్చిమార్చి చూసింది వరలక్ష్మి. కాసేపు అంతా మౌనం.

జానకి, శ్రీధర్ మొహాల్లో రంగులు మారసాగాయి. శ్రీధర్ గొంతు పెగుల్చుకుని "రేష్మ చదువుకుంటోంది. ఇప్పుడప్పుడే పెళ్ళి చేయాలన్న ఆలోచన లేదు వరలక్ష్మీ!" మెల్లిగా చెప్పాడు.

"అదేంటన్నయ్యా! రేష్మ చిన్నపిల్లనా! యుక్తవయసొచ్చింది. రేష్మకు పెళ్ళి సంబంధాలు చూస్తున్నారని తెలిసే వచ్చాం."

"చూడు వరలక్ష్మీ! అబ్బాయ్ ఏం చదువుకున్నాడనీ?! ఉద్యోగమా! సద్యోగమా! ఏం చూసి రేష్మను ఇవ్వమంటున్నారు. మేనరికమైనంత మాత్రానా అర్హతలుండొద్దా!" జానకి కొంచెం వ్యంగ్యంగానే అంది.

"వినోద్ వ్యాపారం చేస్తున్నాడు" నెమ్మదిగా చెప్పింది వరలక్ష్మి.

"చూడు వరలక్ష్మీ! వ్యాపారం చేసేవాళ్ళ పరిస్థితి ఎప్పుడు ఏ విధంగా మారుతుందో తెలియదు. భద్రత లేని జీవితం వాళ్ళది. అలాంటివాళ్ళకి మా అమ్మాయినిచ్చి గొంతు కోయలేను. రేష్మ పెళ్ళి గురించి ఇంకేమీ అడగొద్దు" నిష్కర్షగా చెప్పింది జానకి.

"అన్నయ్యా! నీ సమాధానం కూడా అదేనా?" బేలగా అడిగింది వరలక్ష్మి. శ్రీధర్ కిమ్మనకుండా తలొంచుకుని కూర్చున్నాడు. అవమానభారంతో వీర్రాఘవయ్య కండువాను భుజాన సవరించుకుంటూ బయటకు నడిచాడు. వరలక్ష్మి, వినోద్‌లు ఆయనను అనుసరించారు.

* * *

వినోద్ ఆకుచాటు పిందె మాదిరి తల్లిదండ్రుల చాటున పెరిగాడు. పరిస్థితులకు రాజీ పడడమే అతనికి తెలుసు. వినోద్‌పై రేష్మ

## ఎవరివైతేనేం?

నీ మనసులోని బాధ
నాకు తెలుసు తమ్ముడూ
ముప్పై ఏళ్ళ వయసుకే
ముడతలు పడ్డ హృదయంతో
ముడుచుకుపోతున్న నీవు
నిరుద్యోగివో - చిరుద్యోగివో
దళితుడివో - దీనుడివో
భార్యా బాధితుడివో
భగ్న ప్రేమికుడివో
నెత్తుటి గాయాలతో
విప్లవ గేయాలు రచించే కవివో
కళాకారుడివో
ఎవరివైతేనేం
చెట్టుక్రింద కూర్చొని
కొమ్మమీది పండు కోసం చింతిస్తూ
ఋతువులన్నీ ఎదురుచూసే నువ్వు
నిరాశగా కన్నీళ్ళు ఒత్తుకుంటూ
కాలం కాటుతో
మరుగుజ్జుగా మిగిలిపోతున్న నీవు
ఎవరివైతేనేం
చిత్తశుద్ధితో నీకై నువ్వు
శ్రమించినప్పుడు
ఏదీ అసాధ్యం కాదు
అప్పుడు నువ్వు ఎవరివో కాదు
చరిత్ర పుటల్లో నిలిచిపోయే
ఆశయసిద్ధివి - మార్గదర్శివి

\- డా. రాగతి రమ



## కారణం అది కాదు

**క**రీనాకపూర్‌కు, అర్జున్ రాంపాల్‌కు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఈ కారణంగానే కరీనా వాసూ భగ్నానీ చిత్రంలో నటించడానికి ఒప్పుకోలేదన్నది బాలీవుడ్ భోగట్టా. ఆ చిత్రంలో హీరోగా అర్జున్ రాంపాల్ నటిస్తున్నాడు. కరీనా మాత్రం 'నేను ఆ సినిమాను రిజెక్ట్ చెయ్యడానికి కారణం అది కాదు. అర్జున్‌కు, నాకు మధ్య గత ఆరునెలలుగా ఎటువంటి విభేదాలు లేవు' అని చెప్పింది. మరి అసలు కారణం ఏమిటి అంటే మాత్రం ఆ విషయాన్ని దాటేసింది. ఇదివరకంటే ముక్కుమొహం తెలియని హీరో కాబట్టి ఏం మాట్లాడినా చెల్లింది. కానీ ఇప్పుడు అలా మాట్లాడితే తిరిగి తిరిగి తన పీకకే చుట్టుకుంటుందని కారణం అది కాదని నైస్‌గా తప్పించుకుంది కరీనా.

పెంచుకున్న గాఢమైన ప్రేమని గుర్తించే వరలక్ష్మి, వీర్రాఘవయ్యలు సంబంధం అడగడానికి వెళ్ళారు. అవమానాల పాలయ్యారు.

అత్తా, మామయ్యలు తనపై చూపిన అయిష్టతవల్లనే వినోద్ కూడా ఏమీ చేయలేని నిస్సహాయుడయ్యాడు. అతని మనస్సంతా నిర్వికారంగా ఉంది. వినోద్ మస్తిష్కం దారీ, తెన్నూ తెలియని కీకారణ్యంలా ఉంది. అతని మనస్సులో చీకటి, వదనంలో చిక్కని విషాదం అలుముకుంది.

"అన్నయ్య ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అనుబంధాలు, ప్రేమలూ అన్నీ చిన్ననాడేనేమో! మితిమీరిన సంపాదనతో మనుషుల్లో అహం పెరిగి మమతలూ, మానవ సంబంధాలూ అన్నీ హరించుకుపోతున్నాయి. మనస్సుల్లో ఎంత అభిమానం ఉంటే ఏం? మా మధ్యన అంతరాల ముళ్ళ తీగ ఏర్పడింది. వాడు వదిన చేతిలో కీలుబొమ్మ అయ్యాడు" కాఫీ భర్త చేతికందిస్తూ గాఢంగా నిట్టూర్చింది వరలక్ష్మి.

"బాధ పడితే ఏమొస్తుందిలేవే! ఆ పిల్ల మనకు బాకీ లేదు. ఏదైనా రాసిపెట్టుండాలి ... !!" గాఢంగా నిట్టూరుస్తూ అనునయించాడు వీర్రాఘవయ్య భార్య వరలక్ష్మిని.

మంచి రోజుల్లో వినోద్‌కు వేరే సంబంధం చూసి పెళ్ళి చేశారు. వినోద్ పెళ్ళి విషయం తెలిసి రేష్మ మానసికంగా ఎంతో కుంగిపోయింది. రేష్మ గుండెపొరల్లో అలజడి చెలరేగి మనస్సు మొద్దుబారింది. కళ్ళల్లో ఒక్కసారిగా చీకట్లు కమ్ముకుని కింద పడిపోయింది.

'రేష్మా!' అంటూ శ్రీధర్ కూతుర్ని అమాంతం ఎత్తుకుని బెడ్ మీద పడుకోబెట్టాడు. జానకి ఆందోళనతో కూతురి ముఖంమీద నీళ్ళు చల్లింది. కాసేపటికి రేష్మ తేరుకొని కళ్ళు తెరిచింది. 'బావకూ, నాకు పెళ్ళయింది' అంటూ చిత్రంగా మాట్లాడుతూ వింతగా ప్రవర్తించసాగింది.

బావకు మరొకరితో పెళ్ళి జరిగిపోయిందన్న కఠోర సత్యాన్ని రేష్మ జీర్ణించుకోలేకపోయింది. పెద్ద షాక్‌కు గురయింది. తను అగాధంలోకి కూరుకుపోయినట్లు భ్రమించింది. తన జీవితమే అంధకార బంధురం అయినట్లు భావించింది.

రేష్మ గుండెల్లో చిన్ననాటి జ్ఞాపకాలు సవ్వడులు చేస్తోంటే ఆమె మనస్సు శరీరాన్ని విడిచి కొన్ని ఏళ్ళు వెనక్కు వెళ్ళింది. ఆ మనస్సులో ఎన్నో కలలు... ఊహలు... ఆశలు... బావతో పంచుకున్న ఎన్నో ఊసులూ, అనుభూతులు అన్నీ ఆమెను చుట్టుముట్టి ఊపిరి ఆడకుండా చేస్తున్నాయి.

రేష్మను ఎంతోమంది మానసిక వైద్య నిపుణులకు చూపించారు. జబ్బు నయం కాలేదు. పిచ్చి కుదరందే పెళ్ళి చేసుకునే నాధుడు లేడు. మానసికంగా కోలుకున్నాక రేష్మకు పెళ్ళి చేయాలనుకున్నారు జానకి, శ్రీధర్‌లు. రేష్మకి

## మళ్ళీ తనూరాయ్

'ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం' హిట్ హీరోయిన్ తనూరాయ్ కొద్దికాలం పాటు తెరమరుగై ఇప్పుడు మళ్ళీ ప్రత్యక్షం అయ్యింది. ఆ చిత్రం హిట్ అయినా ఆమెకు అవకాశాలు రాకపోవడంతో కోల్‌కతా వెళ్ళి మళ్ళీ తిరిగి వచ్చింది. ప్రస్తుతం ఈ బెంగాలీ భామ దర్శకుడు ఉమామహేశ్వరరావు రూపొందిస్తున్న 'అవును... నిజమే' చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రం పెద్ద బ్రేక్ ఇస్తుందని తనూరాయ్ ఆశపడుతోంది.





## బరువు తగ్గిన అందాల రాశి

ఆమధ్య బరువు పెరిగి ఐటమ్ నెంబర్స్‌కే పరిమితం అయిన రాశి ఇటీవల స్లిమ్‌గా మారింది. ముఖంలోనూ మునుపటి అందం వచ్చింది. దీనితో మళ్ళీ తన కెరీర్ మలుపు తిరగగలదని భావిస్తోంది. 'నిజం' చిత్ర విజయం తనకు మునుపటి స్థానాన్ని సంపాదించి పెడుతుందనే ఆశతో ఉంది అందాల రాశి. డైటింగ్ చెయ్యడం కష్టంగా ఉన్నా, అవకాశాలు రావాలంటే స్లిమ్‌గా అవ్వక తప్పదనే నిజాన్ని రాశి లేటుగా గ్రహించింది.

---

పిచ్చి దీర్ఘించింది. కూతురి 'రంధి'తోనే శ్రీధర్ మానసికంగా కుంగి కృశించి హైపర్‌టెన్షన్‌తో ఒకానొక రాత్రి కన్నుమూశాడు. 'భర్త చావు' జానకిని కోలుకోలేని విఘాతానికి గురిచేసింది. జానకి జీవితమే ఎడారిలా మారింది.

జానకికి ఇరుగూ, పొరుగూ సానుభూతి ఎక్కువయింది. చుట్టాలూ, తెలిసినవాళ్ళూ పరామర్శించడానికి ప్రవాహంలా వస్తున్నారు. వచ్చినవాళ్ళ సానుభూతి వచనాలు, గత చరిత్రల ఉపాఖ్యానాలతో జానకికి పిచ్చెక్కిపోతోంది.

కాలం గడుస్తున్నకొద్దీ జానకి బాధల్ని క్రమంగా మరచిపోసాగింది. ఇప్పుడిప్పుడే జానకి సంసారపు బండి మళ్ళీ గాడిలో పడి తన కుంటి నడకను సాగిస్తోంది.

రేష్మ 'సైకో'గా మారింది. విచిత్రంగా ప్రవర్తిస్తోంది. అప్పుడప్పుడు రేష్మ చేష్టలు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. తను గాఢంగా ప్రేమించిన బావ తనకు దక్కలేదన్న ఒకే ఒక్క బలీయమైన కారణం చేత జీవితంలో సర్వస్వం కోల్పోయినట్లుగా భావించింది. రేష్మ తన మనోఫలకంపైన ఏర్పర్చుకున్న ఊహాచిత్రం చెదిరిపోయింది. ఆమె నిర్మించుకున్న ఆశల పొదరిల్లు ధ్వంసమైంది. కలలవంతెన కూలి కన్నీటి నదిలో పడిపోయింది. రేష్మ తన జీవితాన్ని కాన్వాస్ మీద కనువిందు చేసే అందమైన చిత్రంలా ఊహించుకుంది. కానీ తీరని కోరికతో ఆ సుందర చిత్రం డీకంపోజ్ అయింది.

* * *

ఉదయం నుంచి చీకట్లు కురుస్తూ ఎడతెరిపి లేకుండా చినుకుల్ని రాలుస్తూ బరువైన వాతావరణం. కిటికీ లోంచి అల్లంత దూరాన జిడ్డు పట్టిన జీర్ణ వస్త్రంలా, ముసలి ముడుతల శరీరం లాంటి ఆకాశాన్ని చూడలేక కళ్ళు మూసుకుంది రేష్మ. మూసిన రెప్పల్లో మూటలు కట్టిన నీళ్ళు. ఆమె మనస్సంతా అల్లకల్లోలంగా ఉంది. ఎడతెరిపి లేని ఆలోచనలతో పోరాడుతోంది.

తనకు అందరూ వున్నారు. అయినా తనకేమీ కారు. 'నాలుగేళ్ళ వేదన భగ్నచిత్రంలా, ఉద్విగ్న హృదయంలా వెలుగు నీడల మధ్య కొట్టుమిట్టాడుతోంది.

డిప్రెషన్... షాక్... పడిపోయింది రేష్మ. కొద్ది క్షణాల్లో స్పృహలోకి వచ్చింది. చీమ చిటుక్కుమన్నంత నిశ్శబ్దం. చుట్టూ కలియజూసింది మూగగా... అంతే తన చుట్టూ ఉవ్వెత్తున మంటలు. కిరసనాయిల్ వాసన .... ఎర్రగా పసుపుపచ్చగా అంతెత్తున పొడుగైన అగ్గి పాము నాలుకల్లా....! బాధను భరించలేక 'అమ్మా' అంటూ పొలికేక. ఆ కేకకి దిక్కులు పిక్కటిల్లాయి. అది కన్నపేగులు కదిలే ఆర్తనాదం. రేష్మ కాలి కుప్పకూలింది. కన్నెగానే తన జీవితాన్ని చాలించుకుంది.

* * *

"తల్లిగా కూతురుకి మంచి సంబంధం కోరుకోవడం, గవర్నమెంటు ఉద్యోగి సంబంధం కుదిరితే కూతురు సుఖపడుతుందని ఆశపడడం తను చేసిన నేరమా? కన్నపేగు కళకళలాడడం కోసం అన్నీ త్యజించి అణువణువూ ధారపోసి, అహర్నిశలు కంటికి రెప్పలా కాపాడుతూ, బిడ్డని గుండెల్లో పొదువుకుని అల్లారుముద్దుగా లాలించి పెంచితే ... చివరకు ఆ కూతురే లేకుండా పోయింది. కట్టుకున్న భర్తనీ, కన్న కూతురినీ పోగొట్టుకుని గుండె పగిలి తనేడుస్తోంటే ఇరుగు పొరుగు వాళ్ళ మాటలు ఈటెల్లా తన గుండెల్ని తూట్లు పొడుస్తున్నాయి. తన జీవితం నిండా అన్నీ కన్నీటి దృశ్యాలే" అంటూ జానకి తనలో తాను పరిపరి విధాలా కుమిలిపోసాగింది.

* * *

గతం చూరును పట్టుకుని రాలుతున్న జ్ఞాపకాల చినుకులు జానకి కనుకొనుకుల్లో తడితడిగా మెరుస్తున్నాయి. చీకటి వెలుగుల్లాంటి ఎన్నో ఆలోచనలు ఆమె బుర్రని తొలుస్తున్నాయి.

ఒక తల్లిగా రేష్మకి ఆలోచనల్నీ, ఆశల్నీ, భావాల్నీ హృదయం నుంచి వ్యక్తంచేసే స్వేచ్ఛనిచ్చీ అవి ఫలించడానికి కావలసిన సహృదయత, తగిన వాతావరణం ఏర్పరిచి ఉంటే రేష్మ జీవితం అర్ధాంతరంగా ముగిసివుండేది కాదు.

'అమ్మా' అన్న పిలుపుతో 'రేష్మ జ్ఞాపకాల' అలల్లో కొట్టుకుపోతున్న జానకి ఒక్కసారిగా తేరుకుంది. ఎదురుగా రెండో కూతురు సుష్మా. ఎదలో దుఃఖం పొంగి పొరలిరాగా సుష్మని గుండెల్లో పొదివి పట్టుకుని వర్షిస్తోన్న అశ్రుకణాల్ని కళ్ళలోనే అదిమిపట్టింది. 'కనీసం ఈ బిడ్డకైనా కోరుకున్న వ్యక్తితో పెళ్ళి జరిపించాలి' పశ్చాత్తాప హృదయంతో దుఃఖాన్ని దిగమింగుకుంటూ తనలో తాను గొణుక్కోసాగింది జానకి.